
# ఓ ఆత్మ కథ

## చామర్తి ఆచార్య

**ఈ** రైలు పట్టాలంటే నాకు చాలా ఇష్టం. నేనూ, రాంబాబూ ఎప్పుడొస్తామా అని ఈ పట్టాలు రోజంతా ఎదురుచూస్తుంటాయి. నేనూ వాడూ చెరో పట్టామీద నడుస్తూ ఐదు కిలోమీటర్ల దూరంలో వున్న పక్కస్టేషన్ కెళ్ళి రావటం ప్రతి సాయంత్రం మా జీవితాల్లో ఒక భాగమైపోయింది. కానీ ఎప్పుడూ ఈ నడకకి నేనింత ప్రాముఖ్యతనిస్తున్నట్లు నాకే తెలీదు. ఈరోజు కూడా రాంబాబు రాడేమోనన్న అనుమానం నాలో విపరీతమైన అసహనాన్ని రేపుతోంది. వారం రోజులైంది వాడూ నేనూ కలసి ఇక్కడ నడచి.



**రాంబాబు...**

నన్ను మిత్రుడిగా, అంతకంటే ఎక్కువగా ఆరాధించేవాడు. నేను మాత్రం నా తీరులోనే వాడినెప్పుడూ మిత్రుడిగా అనుకోలేదు. వాడినేకాదు, మనిషి అనే వాడినెవ్వడినీ నేనెన్నడూ అభిమానించలేదు. 'అభిమానం', 'ప్రేమ' – ఇవన్నీ నాకు కృతకంగా కన్పిస్తాయి. ఆ ఫీలింగ్స్ అన్నీ మనిషి బలహీనతలని నేను నా అనుభవం ద్వారా నేర్చుకున్న నిష్ఠుర సత్యం.

ఇప్పుడు నేను కూర్చున్నట్లే, నేనెప్పుడైనా ఆలస్యంగా వస్తే రాంబాబూ ఇలానే ఓ పట్టా మీద కూర్చునేవాడు. దూరం నుంచి ట్రెయిన్ వస్తున్నా, మొండిగా, నేను పిలుస్తానని ఎదురుచూస్తూ కూర్చునేవాడు. నేనొచ్చేవాడినే కానీ పిలిచేవాణ్ణి కాదు. ఎప్పుడూ ఓటమి వాడిదే. రైలు దగ్గరకి రానిచ్చి, లేచి వచ్చేసేవాడు. ''నేనంటే నీకు ఏమాత్రమూ అభిమానం లేదు కదూ?'' అని అడిగేవాడు... జాలిగా. అలాటి క్షణాలు నాకు చాలా పేలవంగా, చికాకుగా తోచేవి.

దూరంనుంచి ట్రెయిన్ వస్తోంది. రాంబాబొచ్చేదాకా నేను లేవకపోతే... నవ్వొస్తోంది. నేను నవ్వినా, నవ్వాలనిపించిన సందర్భాలు నా జీవితంలో చాలా తక్కువ. నన్ను నవ్వించాలని రాంబాబు చేసిన ప్రతి ప్రయత్నమూ నాకు చికాకునీ, వాడికి ఓటమినీ తెచ్చిపెట్టేది.

రాంబాబొస్తున్నాడు. ఈ వారం రోజులకీ వాడిలో చాలా మార్పొచ్చింది.

ముఖంలో అస్సలు జీవం లేదు. నడిచొస్తున్న శవంలా వున్నాడు. తెల్ల షరాయి, జుబ్బా... ఖైదీలా.

'రారా!' అనబోయేను. నాకే వింతగా తోచింది. మొదటిసారిగా వాడిని చూస్తుంటే 'అభిమానం' లాంటిదేదో కలుగుతోంది. నాపై నాకే అయిష్టత పెరుగుతున్నట్లు అన్పిస్తోంది.

రాంబాబు ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. వాడి కళ్ళలోంచి నీటిబొట్లు... నన్ను జలపాతంలా తడిపేస్తూ... నాలోనుంచి పారి, పట్టాలపై మా నడకల పాదముద్రల్ని కడిగేస్తున్నాయి...

''నీకోసం నేను నా ప్రాణాల్నిస్తానా... నిన్ను చంపుకుంటానా?'' నూతిలోనుంచి వచ్చినట్లు వాడి గుండె లోతుల్లోని మాటలు...

***

రాంబాబూ నేనూ ఈ ఊరి అనాథ శరణాలయంలో పెరిగాం. బహుశః వాడిది నా వయస్సే. నాకంటే భయంకరమైన గతం. మొదటినుంచీ నన్ను అన్ని తగవుల్లోనూ వెనకేసుకొచ్చేవాడు. నాకోసమే అన్నట్లు బ్రతికేవాడు.

నేనెప్పుడూ వాడినీ, వాడి వాలకాన్నీ నమ్మలేదు. నా కారణాలు నావి. నాకో అద్భుతమైన శరీరాన్నిచ్చేడు. ఇంకా అద్భుతమైన తెలివితేటలనిచ్చాడు. ఆ అనాథ శరణాలయంలో అందరిలోనూ అందమైనవాడిని నేను. నా జబ్బుసత్తువ అక్కడున్న టీచర్, వార్డెన్లతో సహా అందరికీ సుపరిచితం. లెక్కల్లో తప్పించి, అన్ని సబ్జెక్టుల్లోనూ ఫస్ట్ నేను. లెక్కలు మాత్రం రాంబాబు సొత్తు అనేవారంతా. నమ్మబోయాను. సెవెన్త్ ఎగ్జామ్స్‌లో వాడు లెక్కల పేపర్ కొట్టేశాడు. 'ఇంతదానికి మా టీచర్లెందుకు వాడి లెక్కల పరిజ్ఞానానికి అబ్బురపడిపోయేవారో' అన్నది నా ప్రశ్న... తర్వాత మిగిలిన క్లాస్‌మేట్స్ నా దగ్గరికొచ్చి 'నువ్వు లెక్కల పేపర్ కొట్టేసేవనే రాంబాబూ కొట్టేసేడు' అని చెబుతుంటే... కక్ష. రాంబాబు దేవుడు – అలాంటి దేవుణ్ణి, నన్ను వాడు పిచ్చిగా అభిమానిస్తున్నా సరే, దగ్గరికి చేరనీయని నేను రాక్షసుడిని. ఈ భావం నాపై ఏహ్యతగా వాళ్ళ ముఖాల్లో స్పష్టంగా కన్పించేది. ఆ రాత్రి రాంబాబు తలగడకింద వాడు ప్రాణంగా దాచుకున్న వాడి చనిపోయిన అన్న చొక్కా, లాగూ పోయాయి. 'అది నీ పనే కదూ' అని నన్ను అనుమానించిన మా క్లాస్‌మేట్స్ దవడలు పగిలిపోయాయి – రాంబాబు చేతిలో... మళ్ళీ వాడు దేవుడు – నేను రాక్షసుడిని.

ఈ చిత్రహింస నుంచి నాకు నా తొమ్మిదో తరగతిలో విముక్తి లభించింది. ఊరిలో పార్వతీశం అని ఓ తెగబలిసిన కోటీశ్వరుడు నన్ను దత్తత తీసుకున్నాడు!

***

పార్వతీశానికి భార్య లేదు. శారద అని ఓ కూతురుంది. పార్వతీశం నన్ను ట్రీట్ చేసిన విధానం మనుషుల గురించిన నా ఫిలాసఫీని నిరూపించిన మరొక మూలకం. అతను రాబోయే ఎలక్షన్లలో పోటీ చేయబోతున్నాడు. దానికై రచించబడిన అనేక పథకాల్లో ఒక కీలకఘట్టం ఒక అనాథను దత్తత తీసుకోవడం. నాకున్న రౌడీ స్వభావం, అందం, తెలివి – అన్నీ ఓ రాజకీయ నాయకుడి కొడుకుకి వుండాల్సిన అంశాలని పార్వతీశంకి తెలుసు. నాకు ఏలోటూ లేకుండా తనక్రింద పని చేసే గూండాలా చూసుకునేవాడు. వ్యసనమనదగ్గ ప్రతిదీ నా అందుబాటులోకొచ్చింది. నేను ఎమ్మెల్యే కొడుకునయ్యాను.

నేను శరణాలయం వదిలాక రాంబాబు చదువు పూర్తిగా పాడయ్యింది. సాయంత్రాలు ఈ రైలు పట్టాలమీద కలిసి నడుస్తూ వాడి విషయాలన్నీ చెప్పేవాడు. నేను విడిపోయినందుకు బాధపడేవాడు.


ఓ మూడేళ్ళు కష్టపడి టెన్త్ పూర్తిచేసి, మరో మూడేళ్ళ తర్వాత, 'ఇక నావల్ల కాదూ' అని ఇంటర్ మానేశాడు. వూర్లో గొడవల్లో దూరి, రాజకీయాల్లో చేరాడు. పలుకుబడి సంపాదించాడు. మళ్ళీ ఎలక్షన్లు.

ఆడిన నాటకమే ఇదంతా – నా కూతుర్ని పొట్టన పెట్టుకున్నా'డని నా తండ్రీ భారీ ప్రచారం చేసుకున్నారు. సాయంత్రాలలో ఈ పట్టాలపై కలిసినపుడు రాంబాబు నన్ను పట్టుకొని ఏడ్చేవాడు. నా చెల్లెలితో గడిపిన క్షణాలను తల్చుకుని కుమిలిపోయేవాడు.

''నేను రాక్షసుడినయిపోతున్నానా.. ఈ రాజకీయాల్లో చేరాక మర్డర్లూ, రేప్‌లూ నాకు సాధారణ మైపోతున్నాయి'' అనేవాడు. ''నన్ను నువ్వయినా నమ్మరా... నా శారదని నేను చంపుకుంటానా?'' అని ఏడ్చేవాడు. ''నిన్ను నమ్మానూ అని ఒక్క మాట చెప్పరా'' అని వేడుకొనేవాడు.

మొత్తానికి రాంబాబు ఎమ్మెల్యే అయ్యాడు. నా తండ్రి బెంగతో మంచంపట్టి గతించాడు. కొన్ని కోట్ల ఆస్తి నా పరమైంది.

ఓ నాలుగు టెన్యూర్లకి రాంబాబూ కోటీశ్వరుడయ్యాడు. మనిషి మాత్రం బాగా చితికిపోయాడు.




అదేరోజుల్లో ఓసారి రాంబాబు నా చెల్లెలి రూమ్‌లో పట్టుబడ్డాడు. చంపేసినంత పనిచేశారు. 'చంపినా సరే, నేను రాంబాబునే చేసుకుంటా' అందా అమ్మాయి. 'రాంబాబు మంచివాడే' అని నేనూ ఓ మాటన్నాను. అప్పుడు నా పెంపుడు తండ్రి కొట్టిన దెబ్బని ఇప్పటికీ నా నుదుటిమీది గాటు గుర్తుచేస్తుంటుంది. నేను కోమానుంచి బయటపడేసరికి వారం పట్టింది.

ఈలోపున రాంబాబు, ఆ పిల్లా పారిపోయి పెళ్ళి చేసుకున్నారు. పోలీసు స్టేషన్‌లో పార్వతీశం ప్రతిపక్షం వాళ్ళు దగ్గరుండి తంతు జరిపించేరు. మరో మూడు రోజులకి గ్యాస్ సిలిండర్ పేలి, ఆ అమ్మాయి చనిపోయింది. 'ఎదిరించి పెళ్ళి చేసుకున్నందుకు పార్వతీశమే కూతుర్ని చంపే'డని రాంబాబు వర్గమూ, 'సింపతీకోసం రాంబాబు విపరీతంగా తాగేవాడు. ''నేను చేసే పనులకి ప్రాయశ్చిత్తం లేదురా'' అనేవాడు. ఓ శరణాలయం కట్టాడు. హాస్పిటల్ కూడా పెట్టాడు కానీ కిడ్నీల వ్యవహారంలో జైలుదాకా వెళ్ళి, రాజకీయ సన్యాసం చేయాల్సి వచ్చింది.

''ఒరే! పెళ్ళి చేసుకోవచ్చు కదరా?'' అనేవాడు. నాకు నిజానికి ఆ అవసరం లేదు. 'కుటుంబం' అనే పదం నాకు నచ్చదు. అది వాడికీ తెలుసు. ''సర్లే, నీకేం తక్కువ? నిత్య శోభనపెళ్ళికొడుకువి... ఒరే! నేనెందుకు మళ్ళీ పెళ్ళి చేసుకోలేదో తెలుసా? శారదరా! నాకీ భోగాలన్నీ ఇచ్చి వెళ్ళిపోయింది... నేనూ వెళ్ళిపోయేవరకూ మరొకర్ని తాకకూడదనుకున్నాను. అంతే!'' అనేవాడు.

***

రాంబాబు ఆస్తి తక్కువేమీ కాకున్నా, వాడి

ధ్యాసంతా నా ఆస్తిపైనే వుండేది. ''ఒరే! ఒంటరిగా ఆ లంకంత ఇంట్లో వుంటున్నావ్.. జాగ్రత్త!'' అన్నాడు ఒక సాయంత్రం - రైలు పట్టాలమీద.

మర్నాడు నా యావదాస్తినీ నా తదనంతరం రాంబాబు నడుపుతున్న శరణాలయానికి వర్తించేలా వీలునామా వ్రాశాను. ఆ సాయంత్రం రాంబాబుకీ విషయం చెబితే ఆనందంతో పొంగిపోయాడు. వాడిపై నాకున్న నమ్మకానికిది నిదర్శనమన్నాడు. నాకు నవ్వొచ్చింది.

ఆ రాత్రి నాపై ఎవరో హత్యాయత్నం చేశారు. తప్పించుకొని, వాడివెంట పడ్డాను. ఇద్దరం కలబడ్డాం. కొంతసేపటికి రాంబాబు ప్రత్యక్షమయ్యాడు. పిస్టల్‌తో వాడ్ని కాల్చేశాడు.

అంత రాత్రివేళలో నా యింట్లోకెపుడూ రాంబాబు రాలేదు. పైగా వచ్చిన అగంతకుడు లొంగిపోయి, నిజం కక్కేవేళలో వచ్చి వాడిని చంపేశాడు. నా ఆలోచనల్ని రాంబాబు పసిగట్టేశాడు.

''చూపేంట్రా? నాపైనే అనుమానమా? నీపైన ఈ ప్రయత్నం జరగబోతోందని నాకేనాడో తెలుసు. అందుకే నీతో ప్రతిరోజూ ఆ పట్టాలపై నడక, రాత్రిళ్ళు కాపలా... నీకోసం ఎన్ని చేస్తున్నాను! నీకు తెలీదురా... నీకెంతమందో శత్రువులిక్కడ..''

నిజమే. అందరూ శత్రువులే. నేను చనిపోతే నా కోట్ల ఆస్తివల్ల లాభపడే రాంబాబు నా మొదటి శత్రువు.

''ఒరే! నీకు దండం పెడతాను. ఎవరేమన్నా పడతాను గానీ నువ్వు మాత్రం అనుమానించకురా..'' ఇంకా ఏదో చెప్పబోయాడు. నేను వినదల్చుకోలేదు. గేట్ చూపెట్టాను. వెళ్ళిపోయాడు. ఏడ్చుకుంటూ వెళ్ళిపోయాడు. ఏడ్చే మగవాడినే కాదు, మనిషి అనే జీవాన్ని దేన్నీ నమ్మే స్థితిలో లేను నేను.

లాయర్‌కి ఫోన్ చేశాను. వీలునామా మార్చి, మొత్తం ఆస్తి నేను పెరిగిన శరణాలయానికి వ్రాయమన్నాను. అర్ధరాత్రి దాటాక రాంబాబు నుంచి ఫోన్ వచ్చింది.

''ఒరే! ఒక్కసారి ఇక్కడికి రారా! ప్లీజ్. కాదనకు. ఇదే నా చివరి రిక్వెస్ట్. జరిగినదాన్ని భరించలేకపోతున్నాను. తట్టుకోలేక...''

వస్తానని ఫోన్ పెట్టేశాను. వాడింటికెళ్ళే సరికి నా లాయర్ అక్కడే వున్నాడు! ఎప్పట్నుంచి మందుకొడుతున్నారో గానీ ఆ లాయర్‌గాడు ఈ లోకంలో లేడు. నన్ను రాంబాబు ఆహ్వానించాడు. సోఫాలో కూర్చోబెట్టాడు. ''సారీరా! మీ లాయర్ అంతా చెప్పేశాడు. నీ ఆస్తి - నీ ఇష్టం. నీకు తెలీదు గానీ అతనూ నేనూ బాగా క్లోజ్. దాంతో నువ్వు రాకుండానే మొదలెట్టేశాం... జస్ట్ మినిట్'' అని లోపలికెళ్ళి, రెండు విస్కీ గ్లాసులతో వచ్చాడు. ''ఇంపోర్టెడ్. స్పెషల్లీ ఫర్ యూ. హేవిట్'' అని ఓ గ్లాస్ నాముందుంచి, రెండోది తనవైపు పెట్టుకున్నాడు. గ్లాసుల్లో ద్రవం... విషంలా... వాడి గ్లాసులోని విస్కీకీ, నా గ్లాసులోదానికీ నాకేదో తేడా తెలుస్తోంది.

నా వీలునామా - 'ఇదే నా చివరి రిక్వెస్ట్' అని వాడి అభ్యర్ధన - ఈ లాయర్...

''ఐస్ కావాలి'' అన్నాను.

''వేసినదేరా..'' వాడి గొంతులో ఖంగారు.

''ఎప్పుడో కలిపినవి.. ఐస్ కావాలి. ప్లీజ్'' మొండిగా అన్నాను.

పరిశీలనగా నన్ను చూసి, ''నన్ను నమ్మరా'' అని, ఎలాగైతేనేం, లేచాడు. బాగా తూల్తున్నాడు. వాడు వచ్చేలోపు గ్లాసెస్ మార్చాను. ఐస్ తెచ్చి వేసి, 'ఛీర్స్' అన్నాడు. గటగటా తాగేశాడు. నేనూ తాగాను.

ఏడవటం మొదలెట్టాడు. మధ్యమధ్యన ముద్దగా మాటలు - ''ఒరే నా ప్రాణాలు నీవిరా... యస్... నువ్వెవరివి?... నా అన్నవి... నన్ను బ్రతికించుకొని, నా కళ్ళముందే చచ్చిపోయిన నా అన్నవిరా... నేను నిన్ను చంపుకోవడమేంట్రా - ఎప్పుడ్రా నువ్వు నమ్ముతావ్? ఓకే... నా ఆస్తి మొత్తం నీకు రాసేశాను... రేపట్నుంచి ఇదంతా నీదే.... ఒరే... నీ ఒడిలో...''

ఇంకా ఏదో చెబుతున్నాడు. నా చెవుల్లో క్రమంగా నిండుతున్న హోరు... కళ్ళనుంచి ఆవిరి... నాలో అణువణువూ నిండుతున్న విషం... రాంబాబు వేయి చేతులతో నావైపొస్తూ... లాయర్ నల్లకోటు... కళ్ళముందు చీకటి తెరలు...

మరునాడు ఉదయం మా ఇంట్లో పడిన పేపర్లో హెడ్‌లైన్స్ -

''ఆస్తికోసం మిత్రుడి హత్య - మాజీ ఎమ్మెల్యే దురాగతం''

***

''ఒట్టేసి చెబుతున్నానా ... ఆ విషం నాకోసం కలుపుకున్నది...'' పట్టామీద వచ్చే ట్రెయిన్‌కెదురుగా నడుస్తూ అంటున్నాడు.

''నిన్ను నేను చంపుకోవడమేంటి?''

ట్రెయిన్ దగ్గరవుతోంది. ఈలోపున ఓ వ్యాన్ వచ్చి ఆగింది. దాన్లోంచి నలుగురు పరుగెత్తుకొస్తున్నారు.

''నేను కోరుకున్నదేదీ నా స్వంతం కాదు... అమ్మ, నాన్నగారూ, అన్నయ్య... శారద... నువ్వూ... చివరికి ఈ చావు కూడా!'' పట్టాలు దిగి, వ్యాన్ వైపెళ్ళిపోయాడు. వ్యాన్‌మీద అదేదో మెంటల్ హాస్పిటల్ అడ్రస్. వ్యాన్లోకెక్కించి వాణ్ణి కొడుతున్నారు. వ్యాన్ బయలుదేరింది.

ట్రెయిన్ నాలోంచి దూసుకుపోయింది.

''చూపేంట్రా? నాపైనే అనుమానమా? నీపైన ఈ ప్రయత్నం జరగబోతోందని నాకేనాడో తెలుసు. అందుకే నీతో ప్రతిరోజూ ఆ పట్టాలపై నడక, రాత్రిళ్ళు కాపలా... నీకోసం ఎన్ని చేస్తున్నాను! నీకు తెలీదురా... నీకెంతమందో శత్రువులిక్కడ..''

కాశ్మీర్ కుంకుమపూవు అద్భుతాన్ని కనుగొనండి. కేవలం 4 వారాల్లో!





వారం 1


వారం 2


వారం 3